# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

డెయిలీ.కామ్

బుధవారం 01.04.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## తెలంగాణలో మరో రెండు రోజులు వర్షాలు



తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం మళ్ళీ మారుతోంది. వాతావరణ శాఖ సూచనల ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని జిల్లాల్లో తేలిక పాటి నుండి మోస్తరు వర్షాలు, మరి కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

# చిన్న ఉద్యోగులపై పెద్ద నిర్లక్ష్యం

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హోంగార్డులను స్వరాష్ట్రాలకు బదిలీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అనేక మార్లు రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించినప్పటికీ ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి.**



## హోంగార్డుల బదిలీలపై పట్టింపులేని ప్రభుత్వాలు

- ఎంతకాలం విన్నవించాలి..
- ప్రభుత్వాలకు పట్టదా?
- ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు స్పందించాలి
- స్థానికత కలిగిన 200 మంది హోంగార్డులను సత్వరమే బదిలీ చేయాలి

15 సంవత్సరాల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో నియమితులైన దాదాపు 200 మంది హోంగార్డులు చాలీచాలని రోజు వారి వేతనాలతోను, కుటుంబాలకు దూరంగా ఉంటూ తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారు.వారంతా రాష్ట్ర స్థానికతను కలిగి ఉన్నారు. ఇంటర్మీడియట్ వరకు వారి చదువు రాష్ట్రంలోనే కొనసాగింది. దీంతో వారు తెలంగాణలో నాన్ లోకల్‌గా పరిగణించబడుతున్నారు.



11లో..



## ఒకేసారి మూడు నెలల రేషన్

### పౌర సరఫరాల శాఖ

**హైదరాబాద్, మార్చి 31 :** ఒకేసారి మూడునెలల రేషన్ బియ్యం పంపిణీ చేయనున్న ట్టు పౌరసరఫరాల శాఖ తెలిపింది. బుధవారం నుంచి ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన బియ్యాన్ని పంపిణీ చేయనున్నట్టు పేర్కొన్నది. ఇందుకు సంబంధించి అవసరమైన బియ్యం స్టాక్‌ను రేషన్‌షాపులకు అలాట్ చేసినట్టు వెల్లడించింది. రాష్ట్రం లో 1.05 కోట్ల రేషన్‌కార్డులు ఉండగా, 3.39 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నారని వివరిం చింది. వీరికి పంపిణీ కోసం ప్రతినెలా సుమారు 2 లక్షల టన్నుల బియ్యం అవస రమవుతాయని, దీంతో మూడునెలలకు 6లక్షల టన్నుల సన్న బియ్యా న్ని అం దుబాటులో ఉంచినట్టు పేర్కొన్నది.కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పంపిణీ చేస్తు న్నట్టు తెలిపింది. కాగా, ప్రస్తుతం గోదాముల్లో బియ్యం నిండుగా ఉండటం, రా బోయే సీజన్లకు సంబంధించి ధాన్యాన్ని నిల్వ చేసే పరిస్థితి లేకపోవడంతో గోదా ములను ఖాళీ చేయించాలనే ఉద్దేశంతో కేంద్రం ఒకేసారి మూడునెలల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.



## రాయితీలు ఒప్పందాలు కాదు, సడలింపులే!

### మహారాష్ట్ర పరిశ్రమల కేసులో సుప్రీం స్పష్టీకరణ



**న్యూఢిల్లీ, మార్చి 31:** ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చిన పన్ను రాయితీలను ఎప్పుడైనా ఉపసంహరించవచ్చని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఒకసారి ప్రక టించిన పన్ను రాయితీ జీవితకాలం కొన సాగే హక్కు కాదని తేల్చిచెప్పింది. ఏ హక్కుతో ప్రభుత్వం ఆ రాయితీ ఇచ్చిందో అదే హక్కుతో ఉపసంహరిం చుకోవచ్చని మహారాష్ట్రకు సంబంధించిన కేసులో జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేలతో కూడిన ధర్మాసనం అభి ప్రాయపడింది. సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకొనే పరిశ్రమలకు మహారాష్ట్ర ప్రభుత్వం 1994లో రాయితీలను ప్రకటించింది. ఆ తర్వాత ఆర్థిక సమస్యల కారణంగా 2001లో ఉపసంహరించింది. దాంతో సొంతంగా ప్లాట్లు పెట్టు కొని తమకు అవసరమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుంటున్న కంపెనీలు ఇది అన్యాయమంటూ హైకోర్టు ను ఆశ్రయించారు. హైకోర్టు వారికి అనుకూలం గా తీర్పునిచ్చింది. తాజాగా సుప్రీంకోర్టులో కేసు విచారణకు వచ్చింది. రాయి తీలు ఒప్పందాలు కావని, అవి సడలింపులు మాత్రమేనని సుప్రీంకోర్టు అభి ప్రాయపడింది. ప్రభుత్వం మాట తప్పకూడదనే సిద్ధాంతం ఇక్కడ వర్తించదని చెప్పింది. రాయితీ ఉప సంహరణ పరిశ్రమనే తలకిందులు చేసే పరిస్థితి ఉం టే అన్యాయం అవు తుందని, అలాంటి పరిస్థితి లేనప్పుడు రాయితీ ఉపసం హరించుకొనే అధికా రం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రజాప్ర యోజనం కోసం ప్రభుత్వం ఏ నిర్ణయాన్నయినా ఏ దశలోనైనా మార్చుకోవచ్చని చెప్పింది.

## దేశంలో ఇంధన పరిస్థితి అదుపులో ఉంది

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



**వావ్ థరాద్:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తలెత్తిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇంత సంక్షో భంలోనూ ఇండియాలో పరిస్థితి అదుపు లో ఉందని చెప్పారు. భారత్ సమర్థ వంతంగా అమలు చేస్తున్న విదేశాంగ విధానం, ప్రజల ఐక్యతే ఇందుకు కార ణమని అన్నారు. ప్రధానమంత్రి గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారంనాడు అసర్వా–అసర్వా–ఖేద్‌బ్రహ్మ రైలు సర్వీ సును జెండా ఊపి ప్రారంభించారు. పలు రైల్వే ప్రాజెక్టులను కూడా ఈ సందర్భం గా ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, జాతీయ సంఘీభావం అవ సరమైన ప్రస్తుత తరుణంలో కాంగ్రెస్ నేతలు భయాలు, వదంతులు వ్యాప్తి చేయడంలో బిజీగా ఉన్నారని తప్పు పట్టారు. చిక్కులు మరింత పెరుగుతా యని కాంగ్రెస్ ఎదురుతెన్నులు చూస్తోం దని, తమ రాజకీయ ప్రయోజనాల కో సం పరిస్థితిని వాడుకునేందుకు రాజకీయ రాబందులా ఎదురు చూస్తోందని విమర్శించారు.

## ఒంటిచేత్తో పంజాబ్‌ను గెలిపించిన కూపర్

### పోరాడి ఓడిన గుజరాత్

ఐపీఎసల్ పంతొమ్మిదో సీజన్‌లో వరుసగా నాలుగో మ్యాచ్‌లో ఛేజింగ్ జట్టే విజేతగా నిలిచింది. ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ అదిరే బోణీ కొట్టింది. బౌలర్ల విజృంభ ణతో గుజరాత్ టైటాన్స్‌ను కట్టడి చేసిన పంజాబ్‌ను కూపర్ కొన్నొల్లీ(74 నాటౌట్) ఒంటిచేత్తో గెలిపించాడు. ఓపెనర్ ప్రభ్ సిమ్రన్ సింగ్(37) మెరుపులతో అలవో కగా లక్ష్యాన్ని అందుకునేలా కనిపిం చినా.. ఇంప్యాక్ట్ ప్లేయర్ ప్రసిధ్ కృష్ణ(3–29) వరుస వికెట్లతో భయపెట్టాడు. కానీ, చివరిదాకా నిలబడిన కూపర్.. గ్జావియర్ బార్ట్‌లెట్(11 నాటౌట్)తో కలిసి జట్టును గెలిపించాడు.పద్దెనిమిదో సీజన్ రన్నరప్ పంజాబ్ కింగ్స్ విజ యంతో పంతొమ్మిదో సీజన్‌ను మొదలె ట్టింది. ఉత్కంఠ పోరులో గుజరాత్ టైటా న్స్‌పై వికెట్ల తేడాతో జయభేరి మోగిం చింది. ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా కూపర్ కొన్నొల్లి(74 నాటౌట్) అర్ధశ తకంతో జట్టును గెలిపించాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా చివరిదాకా నిలబడిన కూపర్ పంజాబ్‌ను విజయ తీరాలకు చేర్చాడు. ముల్లన్‌పూర్‌లో గుజరాత్‌ను 162కే కట్టడి చేసిన పంజాబ్ కింగ్స్‌కు కగిసో రబడ ఆదిలోనే షాకిచ్చాడు. డేం జరస్ ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(7) అశోక్ శర్మ క్యాచ్ అందుకోగా పెవిలియన్ చేరాడు. 7 పరుగులకే వికెట్ పడిన వేళ కూపర్ కొన్నొల్లి(74 నాటౌట్) జతగా మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(37)లు దూకుడుగా ఆడాడు. రెండో వికెట్‌కు76 రన్స్ జోడించిన ఈ జంటను రషీద్ ఖాన్ విడదీశాడు.ప్రభ్‌సిమ్రన్ ఔటయ్యాక వచ్చిన శ్రేయాస్ అయ్యర్(18), నేహల్ వధేరా(3)లు విఫలమయ్యారు. అప్పటికీ పంజాబ్ విజయానికి 42 బంతుల్లో యాభై రన్స్ అవసరమవ్వగా కొన్నొల్లి, శషాంక్ సింగ్()లు జట్టును గెలిపించే బాధ్యత తీసుకున్నారు. కానీ, ఇంపాక్ట్ ప్లేయర్ ప్రసిధ్ కృష్ణ(3–29) తెలివైన



బౌలింగ్‌తో వరుస బంతుల్లో శశాంక్, మార్కస్ స్టోయినిస్(0)ను ఔట్ చేయ డంతో గుజరాత్ రేసులోకి వచ్చింది.రబడ ఓవర్లో కొన్నొల్లి రెండు ఫోర్లు బాదగా.. ప్రసిధ్ బౌలింగ్‌లో యాన్సెన్ సిక్సర్‌తో మ్యాచ్‌ను పంజాబ్ వైపు తిప్పాడు. ప్రసిధ్ విసిరిన షార్ట్ పిచ్ బంతిని గ్జావియర్ బార్ట్‌లెట్(11 నాటౌట్) స్టాండ్స్‌లోకి గుజరాత్ ఆశలపై నీళ్లు చల్లాడు. చివరి ఓవర్లో 2 పరుగులు అవసరమవ్వగా.. బౌండరీతో పంజాబ్‌కు 3 వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు కూపర్.

## టీస్టాల్ తొలగించిన కలెక్టర్‌పై పోస్ట్

- క్రిమినల్ కేసు కొట్టివేత
- నిరుడు రాజన్న సిరిసిల్లలో కలకలం రేపిన ఘటన
- 'కలెక్టర్.. కాంగ్రెస్ కార్యకర్త' అంటూ ఎక్స్‌లో పోస్ట్
- తాజాగా కేసును కొట్టేసిన హైకోర్టు
- ఇది గొంతెత్తిన ప్రతి ఒక్కరి విజయమని వెల్లడి

**రాజన్న సిరిసిల్ల మార్చి 31 :** సిరిసిల్లలో టీస్టాల్ తొలగింపు వ్యవ హారంలో కలెక్టర్ తీరుపై సోషల్ మీడి యాలో పోస్ట్ చేసినందుకు నమోదైన క్రిమినల్ కేసును హైకో ర్టు తాజాగా కొట్టివేసింది. ప్రజాప్రయోజన అం శాలపై ఒక ప్రభుత్వ అధికారి ప్రవర్తనను విమర్శనాత్మకంగా ప్రస్తావించడంలో ఎలాంటి నేరపూరిత ఉద్దేశం ఉండదని తీర్పులో స్పష్టంచేసింది. అసలేం జరిగిం దంటే.. రాజన్న సిరిసిల్ల జిల్లాకేంద్రంలోని బతుకమ్మ ఘాట్ ప్రాంతంలో ఫుట్‌పాత్‌పై కేటీఆర్ ఫొటోతో ఉన్న టీస్టాల్‌ను అప్పటి కలెక్టర్ తొలగించారు. టీస్టాల్ నిర్వా హకుడు శ్రీనివాస్‌కు బీఆర్ఎస్ నాయ కులు, కేటీఆర్ అభిమానులు సంఘీభావం తెలిపి మద్దతుగా నిలిచారు. ఓ చిరు వ్యాపారిపై కలెక్టర్ తీరు వివాదాస్ప దమైంది.'రోజువారీ కూలీగా పనిచేసే టీ కొట్టు నిర్వాహకుడు కేటీఆర్ ఫొటో పెట్టుకున్నందుకు.. కలెక్టర్ ఒక స్వతంత్ర ప్రభుత్వ అధికారిగా కాకుండా కాంగ్రెస్ కార్యకర్తలా వ్యవహరిస్తున్నారంటూ హైదరాబాద్‌వాసి నాయిని అనురాగ్‌రెడ్డి నిరుడు ఫిబ్రవరి 19న ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. అంతేగాక అతని దుకాణంలోని కేటీఆర్ ఫొటోను తొలగించగలరేమో గానీ, అతని హృదయంలో ఉన్న కేటీఆర్ అభిమానాన్ని మీరేలా తొలగించగలరని ప్రశ్నించగా, ఆ పోస్ట్ బాగా వైరల్ అయింది. దీనిపై కలెక్టర్ ఆదేశాలతో




అనురాగ్‌రెడ్డిపై సిరిసిల్ల కోర్టులో క్రిమినల్ కేసు నమోదైంది. ఈ కేసును సవాల్ చేస్తూ అనురాగ్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయిం చాడు. మంగళవారం విచారణకు వచ్చిన ఆ కేసును హైకోర్టు కొట్టివేయగా, అనురా గ్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశాడు. ఇది కేవ లం ఒక వేదిక ఉన్నవారికే కాకుండా గొంతెత్తిన ప్రతి ఒక్కరికీ లభించిన విజ యమని పేర్కొన్నాడు.

# ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి



**- బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ప్రజ్ఞాపూర్ బస్టాండ్ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్ గజ్వేల్, ప్రజ్ఞాపూర్, తూప్రాన్ బస్టాండ్ల ఆధునీకరణ, నిర్మాణాల కోసం నిధులను మంజూరు చేసిందని, అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేయకుండా తాత్సారం చేస్తోందని ఆరోపించారు. పనులు అసంపూర్తిగా ఉండటం వల్ల ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా అవసరాలను గుర్తించి, వెంటనే నిధులు విడుదల చేసి యుద్ధప్రతిపాదికన బస్టాండ్ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్పర్సన్ కళ్యాణ్ కర్ పద్మాబాయి నర్సింగ్ రావు, స్థానిక కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# బాలుర గురుకుల పాఠశాలలో తహసీల్దార్ ఆకస్మిక తనిఖీ

**వాస్తవం: కాటారం**



కాటారం మండల కేంద్రంలోని ఎంఎజే పీటీడబ్ల్యూటీఎస్ బాలుర పాఠశాలలో తహసీల్దార్ నాగరాజు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కిచెన్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ను పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు.పాఠశాలలో అందిస్తున్న ఆహార నాణ్యతను సమీక్షించి, మెరుగైన ప్రమాణాలు పాటించాలని సూచించారు. అలాగే ఆర్ఓ ప్లాంట్ నిర్వహణ, తాగునీటి శుద్ధి, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. హాస్టల్ గదులు, వంటశాల, డైనింగ్ హాల్ మరియు పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని ప్రధానోపాధ్యాయులు, సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.అలాగే సదుపాయాల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేపట్టాలని తహసీల్దార్ సూచించారు.

# కుంటి సాకులు చెప్తూ కూడు లేకుండా చేస్తున్నారు

**వార్త కథనాలు ఎన్ని రాసినా, ఏదో కథ చెప్పి దాటవేస్తున్న అధికారులు**

**పేదోడి ఆకలి తీర్చలేని ప్రభుత్వాలు ఎందుకు సారు**

**వాస్తవం : మందమర్రి :**




మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలో గల గ్రామపంచాయతీలు శంకర్పల్లి ,సారంగపల్లి, దుబ్బపల్లికి చెందిన ,పేద ప్రజానీకం గత కొన్ని ఏళ్లుగా ప్రభుత్వం ఇస్తున్న పిడిఎఫ్ బియ్యం ఎవరి గ్రామంలో వారికి ఇవ్వకుండా.. మూడు గ్రామాలకు కలిపి ఒకే గ్రామంలో ఈ రేషన్ బియ్యం ఇవ్వడం వల్ల , పనికి వెళ్తే గాని గాని, కడుపునిండని కటిక పేదరికం అనుభవిస్తూ.. రేక్కాడితే డొక్కాడని పరిస్థితులో కటిక పేదరికం చవిచూస్తూ.. దీనస్థితిలో నిత్యం వెళుతున్న పనికి దుమ్మా కొట్టి. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం కోసం ఎర్రటి ఎండలో కాలినడకన పరాయి గ్రామానికి ప్రయాణం అవుతున్న తీరు ఎంతో దుఃఖానికి గురిచేస్తోంది. తీరా వ్యయ ప్రయాసలకు ఓర్చి అక్కడికి వెళ్లిన తర్వాత, రేషన్ బియ్యం పోసే వ్యక్తి లేకుంటే మళ్లీ కాలినడకన వెనుదిరగాల్సిందే ..ఇలా నెలలో రెండు -మూడు రోజులే బియ్యాన్ని అందిస్తూ.. ఇలానే పోస్తాం ,తీసుకుంటే చేసుకోండి ,లేదంటే లేదంటూ వెటకారపు మాటలు మాట్లాడుతూంటే.. ఆ సూటి పోటి మాటలతో హృదయం అల్లాడిపోతుందంటున్నారు పేద ప్రజలు .ఎవరి గ్రామంలో వారికి రేషన్ బియ్యం ఇచ్చినట్లయితే.. ఈ పల్లె ప్రజలకు బాధలు తప్పుతాయి కదా అంటున్నారు పలువురు. ఈ పల్లె ప్రజలు ఎన్నిసార్లు ప్రభుత్వ అధికారులకు మొరపెట్టుకున్నా


ప్రాంతీయం వాస్తవం

ప్రభుత్వ బియ్యం ప్రజలకు భారం

వాస్తవం : మందమర్రి

వీరి సమస్యకు పరిష్కారం చూపకపోగా.. చిన్న- చిన్న సాకులు చెబుతూ.. అమాయక ప్రజల ఉసురు పోసుకోవడం ఈ ప్రభుత్వ అధికారులకు అంత మంచిది కాదేమో అంటున్నారు పల్లె ప్రజానీకం. ఇప్పటికైనా ఈ గ్రామాల ప్రజల రేషన్ బియ్యం గోస తీర్చాలని, ఈ గ్రామాల ప్రజలు మంగళ వారం ఎమ్మార్వోకి వినతి పత్రం అందించారు.

# మంత్రిని కలిసిన జైపూర్ కాంగ్రెస్ నాయకులు

**జైపూర్ అభివృద్ధిపై వినతి**

**సానుకూలంగా స్పందించిన మంత్రి వెంకటస్వామి**



**జైపూర్ : వాస్తవం**

జైపూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం రాష్ట్ర మంత్రి వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కూన భాస్కర్, ఉప సర్పంచ్ శ్రావణ్తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలిసి హైదరాబాదులోని మంత్రి నివాసానికి వెళ్లి మండలంలో ఉన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా గ్రామాల్లో మౌలిక వసతుల లోపం,రహదారుల దుస్థితి, తాగునీటి సమస్యలు,విద్యా సదుపాయాల కొరత వంటి అంశాలను వివరించారు.ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకో వాలని మంత్రిని కోరారు.వివరాలను శ్రద్ధగా విన్న మంత్రి వెంకటస్వామి సానుకూలంగా స్పందించారు.సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను దశలవారీగా పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు గ్రామానికి చేరే లా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబల్ల రవి రెడ్డి, మంతెన లక్ష్మణ్,అంబల్ల సంపత్ రెడ్డి,అరిగెల శ్రీనివాస్ గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**సీతారామచంద్రస్వామి ఆలయంలో**

# ఘనంగా పూర్ణాహుతి



**వాస్తవం, దౌల్తాబాద్, మార్చి 31:** దౌల్తాబాద్ మండలం ఇందూప్రియల్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన యజ్ఞ కార్యక్రమం ఘనంగా కొనసాగింది. ఈ యజ్ఞంలో భాగంగా బుధవారం పూర్ణాహుతి కార్యక్రమాన్ని విశేష భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూర్ణాహుతి కార్యక్రమంలో సర్పంచ్ వీరమ్మ స్వాతి స్వామి పాల్గొన్నారు. యజ్ఞశాలలో హోమగుండం చుట్టూ భక్తులు భక్తిశ్రద్ధలతో కూర్చొని స్వామివారిని ప్రార్థించారు. పండితులు వేద మంత్రాలను జపిస్తూ పూర్ణాహుతి నిర్వహించగా, ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక పరవశంతో నిండిపోయింది.ఈ సందర్భంగా సర్పంచ్ వీరమ్మ స్వాతి మాట్లాడుతూ గ్రామ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సమృద్ధి కలగాలని దేవుని ప్రార్థించామని తెలిపారు. గ్రామ అభివృద్ధి మరింత వేగంగా సాగాలని, రైతులు పంటలలో మంచి దిగుబడులు సాధించాలని, యువతకు మంచి అవకాశాలు లభించాలని కోరుకున్నట్లు తెలిపారు.కార్యక్రమానికి గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని ప్రసాదం స్వీకరించారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

మీరు భోజనం చేస్తూ టీవీ చూస్తు న్నారా లేదా సోషల్ మీడియాను వీక్షిస్తున్నారా అయితే వాంతులు కావడం పక్కా. ఎందుకంటే ఏ ఛా నల్‌లో చూసిన కల్తీ ఆహార పదార్థాల బాగోతాలే దర్శనమిస్తు న్నాయి. కల్తీ అల్లం, ఫ్రిడ్జ్‌లో పెట్టిన కుళ్ళిన మటన్, కల్తీ నూనె ఇలా చెప్పుకుంటూ పోతే మనిషి తినడా నికి ఉపయోగించే ప్రతి వస్తువు కల్తీయే. ఇప్పుడు పరిస్థితులు ఎలా దాపురించాయంటే మనిషి వేసుకునే చెప్పులకున్న గ్యారంటీ కూడా మని షి తినే తిండికి లేకుండా పోయిం ది. మనం వాడే ప్రతి వస్తువు అరిగేదాకా వాడొచ్చు రిపేరు చేసు కోవచ్చు. మన దైనందిక జీవితంలో వాడే చెప్పులైనా ఇతర వస్తువులైనా ఏ మెటీరియల్ వాడారు, రేటు, ప్రొడక్ట్ డీటెయిల్స్ అన్నీ తెలుసుకో వచ్చు. వాటిని ఎక్స్ఛేంజ్ చేసుకోవ చ్చు, రిపేరు చేసుకొనే ఆప్షన్ ఉం టుంది. కానీ అదే మనిషి తిండి విషయానికి వచ్చేవరకు ఎంత కల్తీ తింటున్నాడు ఎంత చెత్తను తింటు న్నాడో చెప్పడం ఆ బ్రహ్మతరం కూడా కాదు. ప్రస్తుతమంతా కల్తీ ట్రెండే నడుస్తుంది.

# ఛీ..ఛీ చెప్పులకున్న గ్యారంటీ

# తినే తిండికి లేకపాయే..

- దేంజర్ కెమికల్స్‌తో పిల్లలను చావుకు దగ్గర చేస్తున్న నకిలీగాళ్లు
- తిండి విషయంలో అడవిలోని మూగజీవాలే నయం
- మందుబాబులు ఎంత ఎంఎల్ మద్యం సేవించారో బ్రీత్ ఎనలైజర్‌తో తెలుసుకోవచ్చు మరి రోజు ఎంత కల్తీ ఆహారం తింటున్నామో చెప్పగలమా?
- ఉచిత పథకాలను ఇస్తామని చెప్పే ప్రజా ప్రతినిధులు పైసలు పెట్టి తినే తిండికి గ్యారెంటీ ఇవ్వలేరా
- హెచ్ ఫాస్ట్ టీం దూకుడుతో బయటపడుతున్న కల్తీ బాగోతాలు

వాస్తవం : రాజేంద్రనగర్

మీరు భోజనం చేస్తూ టీవీ చూస్తు న్నారా లేదా సోషల్ మీడియాను వీక్షిస్తున్నారా అయితే వాంతులు కావడం పక్కా. ఎందుకంటే ఏ ఛా నల్‌లో చూసిన కల్తీ ఆహార పదార్థాల బాగోతాలే దర్శనమిస్తు న్నాయి. కల్తీ అల్లం, ఫ్రిడ్జ్‌లో పెట్టిన కుళ్ళిన మటన్, కల్తీ నూనె ఇలా చెప్పుకుంటూ పోతే మనిషి తినడా నికి ఉపయోగించే ప్రతి వస్తువు కల్తీయే. ఇప్పుడు పరిస్థితులు ఎలా దాపురించాయంటే మనిషి వేసుకునే చెప్పులకున్న గ్యారెంటీ కూడా మని షి తినే తిండికి లేకుండా పోయిం ది. మనం వాడే ప్రతి వస్తువు అరిగేదాకా వాడొచ్చు రిపేరు చేసు కోవచ్చు. మన దైనందిక జీవితంలో వాడే చెప్పులైనా ఇతర వస్తువులైనా ఏ మెటీరియల్ వాడారు, రేటు, ప్రొడక్ట్ డీటెయిల్స్ అన్నీ తెలుసుకో వచ్చు. వాటిని ఎక్స్ఛేంజ్ చేసుకోవ చ్చు, రిపేరు చేసుకొనే ఆప్షన్ ఉం టుంది. కానీ అదే మనిషి తిండి విషయానికి వచ్చేవరకు ఎంత కల్తీ తింటున్నాడు ఎంత చెత్తను తింటు న్నాడో చెప్పడం ఆ బ్రహ్మతరం కూడా కాదు. ప్రస్తుతమంతా కల్తీ ట్రెండే నడుస్తుంది. ఒకడు చెత్తతో అల్లం పేస్ట్ చేస్తే, మరొకడు అసలు పాలు లేకుండా కెమికల్ పాలను తయారు చేస్తాడు. విచ్చలవిడిగా ఇంజక్షన్లతో కల్తీ చికెన్, కల్తీ మటన్ గురించి ఎంత తక్కువగా చెప్పుకుం టే అంత మంచిది. అసలు టీ పొడి లేకుండానే టీ తయారీ. నూనెలు, మసాలాలు పప్పులు, ఉప్పులు ఇలా చెప్పుకుంటూ పోతే కల్తీల కహనీలు కోకొల్లలు. తాగి బండి నడిపితే ఎంత ఎంఎల్ మద్యం సేవించాడో చెప్పవచ్చు. ప్రస్తుత ఆధునిక యు గంలో మనిషి శరీరంలోని ప్రతి అణువులో స్కానింగ్ ద్వారా లోపా న్ని, రోగాన్ని పసిగట్టవచ్చు. మనిషి మనుగడకు వాడే ప్రతి వస్తువు సమాచారాన్ని, వాటి పూర్తి వివరా లను తెలుసుకోవచ్చు. అదే తిండి విషయానికి వస్తే తినే చెత్తలో ఎంత కల్తీ ఉందో తెలుసుకునేంత ఓపిక, సమయం నేటి బిజీ జీవితంలో ఎవరికి లేదు. కుటీర పరిశ్రమలుగా రోజుకొకటి బయటపడుతున్న కల్తీ ఫ్యాక్టరీల బాగోతాలు ఊహించుకుం టేనే ఒళ్ళు గగుర్పొడుస్తుంది. కరో నా కంటే డేంజర్‌గా తయారైన కల్తీ రాయుళ్ళ ప్రజలు, పిల్లల జీవితా లతో ఆటలాడుకోవడం క్షమించ రాన్ని నేరమని ప్రజలు మండిపడు తున్నారు. భవిష్యత్తులో ఎలాంటి దౌర్భాగ్యస్థితిలు చూడాల్సి వస్తుందో మోనని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.డేంజర్ కెమికల్స్‌తో ప్రజలను ముఖ్యంగా పిల్లలను చావుకు, క్యాన్సర్ రోగాలకు దగ్గర చేస్తున్న నకిలీకేటుగాళ్లు. వీరికి చట్టాలు అన్న పోలీసులు అన్న భయం లేదు. కాసులకు కక్కుర్తి పడి ప్రజల జీవితాలతో చెలగాట మాడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మానవత్వం అనేది లేకుండా పోయిందని వాపోతున్నారు. దీనికి ఉదాహరణ ఆంధ్రాలో జరిగిన కల్తీ పాల ఘటన. తిండి విషయంలో అడవి లో బ్రతికే శాకాహార జంతువులు, క్రూర జంతువులే నయం అని పలు వురు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి చెత్త తిండిని తినే అవకా శం వాటికి లేదు. అభివృద్ధి చెందు తున్నామని చెప్పుకునే మనిషి చివ రికి ప్రాణాలను హరించే తిండిని తినాల్సి వస్తుంది. కేవలం కాసుల కోసం ఇలాంటి నేరాలకు పాల్పడ డం దారుణమని ప్రజలు వాపోతున్నారు.ఎన్నికలు వచ్చా యంటే ఉచిత పథకాలు ఇస్తామని హామీ ఇచ్చే రాజకీయ నాయకులు పైసలు పెట్టి తినే తిండికి గ్యారెంటీ ఇవ్వలేరా అని ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. పది రూపాయలు పెట్టి రోడ్డు పక్కన టీ తాగినా, జిఎస్టి కట్టి మరి హోటల్లో తిండి తిన్నా, బయట ఎక్కడ తిన్నా కల్తీ లేదని గ్యారెంటీ మాత్రం ఎవరు ఇవ్వలే రు. ప్రస్తుతం ఆరోగ్యాన్ని పాడు చేసుకోవడానికే తింటున్నామన్న ట్లుగా దౌర్భాగ్య పరిస్థితులు దాపు రించాయని మరి కొందరి వాదన. నగర పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో వచ్చిన హెచ్ ఫాస్ట్ టీం దూకుడుతో ప్రతిరోజు కల్తీ భాగోతాలు బయట పడుతూనే ఉన్నాయి. నగరంలో ఆహార కల్తీని అరికట్టేందుకు హెచ్- ఫాస్ట్ టీం (హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీం) ప్రత్యేక విభాగాన్ని నగర పోలీసులు ఏర్పాటు చేశారు.



పశువుల కొట్టంలో కన్నా హీనంగా అపరిశుభ్ర వాతావరణంలో తయారవుతున్న అల్లం వెల్లుల్లి పేస్ట్



నాణ్యతలేని కుళ్ళిపోయిన వెల్లుల్లి

ఈ టీం కేవలం నెల రోజుల్లోనే 61 కేసుల్లో 64 మందిని అరెస్టు చేసి పదిహేను టన్నుల కల్తీ పదా ర్థాలను స్వాధీనం చేసుకుంది. తాజాగా మంగళవారం మైలార్దేవ్‌పల్లి డివిజన్లో కాటేదాన్ పారిశ్రామిక వాడలో ఎస్ కే ఆర్ ఫుడ్ ప్రొడక్ట్స్ గోదాం పై హైదరాబాద్ టాస్క్ ఫోర్స్, హెచ్- ఫాస్ట్ బృందం పోలీసులు దాడులు నిర్వహించారు. ఇందులో అపరిశుభ్రమైన వాతా వరణంలో తయారవుతున్న కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను గుర్తించారు. 22 లక్షల విలువైన 4,032 కిలోల కల్తీ అల్లం పేస్టును సీజ్ చేసి పేస్ట్ తయారీ యంత్రాలు, గ్రైండింగ్ యంత్రాలను స్వాధీనం చేసుకున్నా రు. ఈ అల్లం వెల్లుల్లి పేస్ట్‌లో ఎసి డిక్ యాసిడ్, గమ్ పౌడర్ ఇతర కెమికల్స్‌ను వాడుతున్నట్లు పోలీసు లు విచారణలో తేల్చారు. తయారైన పేస్టును హోల్‌సేల్ కిరాణా దుకాణా లకు, క్యాటరింగ్ సర్వీసులకు సర ఫరా చేస్తున్నట్లు గుర్తించారు. నిర్వా హకుడు హసన్ అలీని అరెస్టు చేసి మైలార్దేవ్‌పల్లి పోలీసులకు అప్పగిం చారు. ప్రజలు కల్తీ ఆహార పదార్థా ల ఫిర్యాదుకు 8712 66 1212 నెంబర్‌కి సమాచారం అందిం చాలని పోలీసులు సూచించారు.

# సమన్వయంతో అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్‌పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి**

మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,రామగుండం పరిధిలో పలు చోట్ల డ్యామేజైన బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ మరో మారు వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆర్ అండ్ బీ,మిషన్ భగీరథ,ఎన్.పి.డి.సి.ఎల్,లోకల్ బాడీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని కలెక్టర్ సూచించారు.నూతన విద్యుత్ పోల్స్,త్రాగు నీటి పైప్ లైన్,రోడ్ల నిర్మాణం,ఇతర అభివృద్ధి పనులు చేపట్టే సమయం లో ఆ ప్రాంతంలో వేసిన అండర్ గ్రౌండ్ డ్యామేజ్ కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సెల్ ఫోన్ నెట్ వర్క్ సజావుగా కొనసాగేందుకు వేసవి కాలం లో విద్యుత్ కోతలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని,మెయింటెనెన్స్ పనుల నిమిత్తం కరెంట్ కోతలు విధించే అవసరం వస్తే బ్యాకప్ ముగిసే లోపు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగేలా చూడాలని అన్నారు.సెల్ ఫోన్ సిగ్నల్,బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ సంబంధించిప్రతి నెలా సంబంధిత శాఖ అధికారులు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ కాళిందిని,ఆర్ అండ్ బి ఈ ఈ బావ్ సింగ్,సి సెక్షన్ సూపరిండెంట్ కుమారస్వామి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స



**వాస్తవం : వేములవాడ**

వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఒక క్లిష్టమైన కేసులో అరుదైన మత్తు మందు పద్ధతిని ఉపయోగించి 60 ఏళ్ల వృద్ధురాలికి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. జగిత్యాల జిల్లాకు చెందిన ఒక 60 ఏళ్ల మహిళ రొమ్ములోని గడ్డ సమస్యతో వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు. ఆమె గత కొంత కాలంగా తీవ్రమైన చక్కెర వ్యాధి షుగర్ తో బాధపడుతున్నారు.అంతేకాకుండాఆమెకు నోరు పూర్తిగా తెరవడంలో కూడా ఇబ్బంది ఉండటంతో సాధారణంగా ఇచ్చే జనరల్ అనస్థీషియా' ఇవ్వడం వైద్యులకు సవాలుగా మారింది.సాధారణంగా ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో రోగులను హైదరాబాద్ వంటి నగరాల్లోని పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేస్తుంటారు. అయితే ఈ రోగి పరిస్థితిని గమనించిన సీనియర్ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ పెంచలయ్య, మత్తు మందు నిపుణులు డాక్టర్ తిరుపతి, డాక్టర్ రాజశ్రీల సలహాతో ఇక్కడే ఆపరేషన్ చేయాలని నిర్ణయించుకున్నారు.అత్యాధునికమైన సెగ్మెంటల్ థొరాసిక్ ఎపిడ్యూరల్ అనస్థీషియా పద్ధతి ద్వారా ఆమెకు అరుదైన మత్తు ఇచ్చి, శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ బృందంలో వైద్యులు మోహన్ కృష్ణ, అలేఖ్య పాల్గొన్నారు. వైద్య బృందం సాధించిన ఈ విజయంపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవీందర్ అభినందించారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి స్థానిక ఆసుపత్రిలోనే మెరుగైన చికిత్స అందించిన వైద్యులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుతం వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో సాధారణ కాన్పులతో పాటు అన్ని రకాల శస్త్రచికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని డాక్టర్ రవీందర్ తెలిపారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోని ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు.

# గంజాయికి అలవాటుపడిన బాలుడిని డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలించిన చెన్నూర్ పోలీసులు

**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ**

మంచిర్యాల జిల్లా చెన్నూర్ పట్టణానికి చెందిన 17 సంవత్సరాల మైనర్ బాలుడు గంజాయి త్రాగుటకు అలవాటుపడటం తో అతనిని మంగళవారం డీ-అడిక్షన్ సెంటర్ కు తరలించడం జరిగినది. ఈ మైనర్ బాలుడు గత కొంతకాలంగా తన స్నే హితులతో కలిసి గంజాయి త్రాగుటకు అలవాటు పడినాడు, ఇతను మహారాష్ట్ర నుండి గంజాయి కొనుగోలు చేసి సేవిస్తుండటంతో గతంలో ఇతనిపై కేసు నమోదు చేయబడి అరెస్ట్ కాబడినాడు. అయినను అతను తన ప్రవర్తన మార్చుకోకుండా తరచు గంజాయి సేవిస్తున్నాడు అని పోలీసులకు సమాచారం రావడంతో అతనిని పట్టుకొని మెడికల్ ఆఫీసర్ సమక్షంలో గంజాయి పరీక్ష చేసే కిట్టు సహాయంతో వైద్య పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ రిపోర్ట్ రావడంతో అతనిపై సెక్ష న్ 27 (బి) ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదుచేసి ఆ మైనర్ బాలుడిని చెన్నూర్ న్యాయ స్థానం ముందు ప్రవేశపెట్టి కోర్టు ఆదేశాల ప్రకారం మంగళవారం ఆ మైనర్ బాలుడి ప్రవర్తనలో మార్పు రావడం కొరకు వైద్య చికిత్స నిమిత్తం డీ-అడిక్షన్ సెంటర్, మంచిర్యాల నందు అడ్మిట్ చేయడం జరిగినది. ఇకపై ఎవరైనా గంజాయి త్రాగుటకు అలవాటు పడిన యువకులు తమ ప్రవర్తన మార్చుకోని యెడల వారిపై కూడా కేసు నమోదు చేసి డీ-అడిక్షన్




సెంటర్ కు తరలించడం జరుగుతుంది. పిల్లల తల్లి దండ్రులు కూడా చెడు వ్యాస నాలకు అలవాటుపడిన తమ పిల్లల నడవడిక పట్ల తగు జాగ్రత్త వహించి వారి ప్రవర్తనలో మార్పు రావడం కొరకు పోలీస్ వారికి సహకరించాలి, అదే విధంగా గంజాయికి అలవాటు పడిన యువకుల గూర్చి సమాచారం తెలిసిన యెడల పోలీస్‌లకు తెలపాలని పట్టణ పోలీసులు తెలిపారు.

# చెన్నూరు టీటీడీ కళ్యాణ మండప స్థలం శుభ్రం

## మంత్రి వివేక్ చొరవతో మారుతున్న రూపురేఖలు



**వాస్తవం : చెన్నూర్ ఆర్సీ**

చెన్నూరు పట్టణ నడిబొడ్డున ఎన్నో ఏళ్లుగా నిరుపయోగంగా పిచ్చి మొక్కలతో నిండిపోయిన (టీటీడీ ) కళ్యాణ మండప స్థలానికి విముక్తి లభించింది.రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాలతో, ఈ ప్రాంతాన్ని శుభ్రం చేసే పనులు యుద్ధప్రాతిపదికన ప్రారంభమయ్యాయి.మంత్రి ఆదేశాల మేరకు చర్యలు.పట్టణంలో అపరిశుభ్రంగా ఉన్న టీటీడీ స్థలాన్ని వినియోగంలోకి తీసుకురావాలని మంత్రి వివేక్ సూచించిన వెంటనే మున్సిపల్ యంత్రాంగం రంగంలోకి దిగింది.మున్సిపల్ చైర్‌పర్సన్ పర్యవేక్షణ మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ శ్రీనివాస్ స్వయంగా పర్యవేక్షించి, భారీ క్రేన్లు, కార్మికులతో సంవత్సరాల తరబడి పేరుకుపోయిన చెత్తను, పిచ్చి మొక్కలను తొలగింపజేశారు.పట్టణవాసుల ఆనందం వ్యక్తం చేశారు ఈ స్థలం పిచ్చి మొక్కలతో నిండిపోయి పాములకు, పురుగులకు నిలయంగా మారిందని, ఇప్పుడు శుభ్రం చేయడం వల్ల ఊరట లభించిందని స్థానికులు చెబుతున్నారు."చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించి, స్థలాన్ని శుభ్రం చేయించిన మంత్రి వివేక్ కి, మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మ శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ రామాలయంలో వైభవంగా కళ్యాణం



**వాస్తవం : కోనరావుపేట**

కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలోని శ్రీ రామాలయం రెండవ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరు కాగా అధిక సంఖ్యలో భక్తజనం పాల్గొన్నారు. మూడు రోజులపాటు బ్రహ్మోత్సవ ఉత్సవాలు జరగగా మంగళవారం స్వామివారి కళ్యాణం ఎంతో వైభవంగా నిర్వహించారు.మల్కపేట గ్రామంలోని శ్రీ సీతారామ హనుమ సమేత రామాలయంలో వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి కళ్యాణం కన్నుల విందుగా ఘనంగా నిర్వహించారు.ఈ కళ్యాణ వేడుకకు చల్మెడ లక్ష్మీనరసింహారావు, సతీమణి సునీల, కుటుంబ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అర్చకుల వేదమంత్రోత్సవాల మధ్య కళ్యాణం కన్నుల విందుగా నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకకు మారుమూల గ్రామాలను ఉండే కాకుండా రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి వేల సంఖ్యలో అత్యధికంగా భక్తజనం రావడంతో రామాలయమంతా రామనామ జపంతో మార్మోగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ వ్యవస్థాపకులు, మల్కపేట గ్రామ ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.కళ్యాణం తిలకించిన భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.

# వైభవంగా రథోత్సవం... ఘనంగా పూర్ణాహుతి

## భక్తుల మధ్య ఊరేగిన సీతారామచంద్రస్వామి





వాస్తవం : దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియల్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచిన రథోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా స్వామివారిని అందంగా అలంకరించిన రథం పై ప్రతిష్ఠించి ఘనంగా ఊరేగించారు.రథోత్సవం సందర్భంగా గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని “జై శ్రీరాం” నినాదాలతో రథాన్ని లాగుతూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. మహిళలు మంగళహారతులు పట్టి స్వామివారికి స్వాగతం పలకగా, చిన్నారులు పూలతో అలంకరించిన రథాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు. రథోత్సవం వెంబడి భజనలు, కోలాటాలు, డప్పు వాయిద్యాలు సాగడంతో గ్రామ వీధులు భక్తితో మార్మోగాయి. స్వామివారి దర్శనానికి సమీప గ్రామాలతో పాటు దూర ప్రాంతాల నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. రథోత్సవం సందర్భంగా భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వీధిలో భక్తులు నీరాజనాలు సమర్పిస్తూ స్వామివారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణలు, పూలతోరణాలు ఉత్సవానికి మరింత శోభను చేకూర్చాయి.రథోత్సవం అనంతరం ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. యజ్ఞశాలలో హోమగుండం చుట్టూ భక్తులు కూర్చొని భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. పండితులు వేద మంత్రాలు జపిస్తూ పూర్ణాహుతి నిర్వహించగా, ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.అదనంగా చిన్నారులు ప్రదర్శించిన కోలాట నృత్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. సంప్రదాయ వేషధారణలో చిన్నారులు ప్రదర్శించిన కోలాటం ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే ఈ కార్యక్రమం ప్రేక్షకులను అలరించింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరమ్మ స్వాతి స్వామి, ఉప సర్పంచ్ కుమార్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేశం, నాయకులు శ్రీనివాస్, కుమార్, భాస్కర్, రాజు, గణేష్, శివరాం, నరేందర్ రెడ్డి, స్వామి, శంకర్, సత్తయ్య, రవి, పర్శరాం, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ కొమురయ్యకు ఘన సన్మానం



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

1985 సంవత్సరంలో పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా నియమితులై 41 సంవత్సరాలపాటు అంకితభావంతో సేవలందించిన కొమురయ్య, కానిస్టేబుల్ స్థాయి నుండి ఏఎస్ఐ పదోన్నతిని పొంది సమర్థవంతంగా విధులు నిర్వహించారు.ప్రస్తుతం జిల్లాలోని బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో సేవలందిస్తు పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా, జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే కొమురయ్య కి జ్ఞాపిక అందజేసి,వారి దీర్ఘకాల సేవలను ప్రశంసిస్తు శుభాకాంక్షలు తెలిపారు.సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖలో మీరు అందించిన సేవలు మిగతా వారికి స్ఫూర్తిదాయకం అని,ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని, వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు.పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో  తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని, తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు.ఎటువంటి అవసరం ఉన్న  పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీచంద్రయ్య, వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్, కోమురయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్సి ఎస్టీల శ్రేయస్సు కోసమే పౌరహక్కుల కార్యక్రమం

## దాసరి తిరుమలేష్



వాస్తవం : మోత్కూర్

మోత్కూర్ మండలంలోని ముషిపట్ల గ్రామంలో ఆర్ఐ కాసోజు రవి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ గారు  మాట్లాడుతూ కుల మత జాతి లింగ బేధాలు అని లేకుండా గ్రామంలోని ప్రతి ఒక్కరు కలసి ఉండాలని గ్రామంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వ పరంగా అందాల్సిన డబ్బులు ఆలస్యం కాకుండా వెంటనే వారికి చెక్కులు అందచేయ్యాలని ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసులల్లో బాధితులకు ఇవ్వాల్సిన పరిహారలు ప్రభుత్వం వెంటనే అందచేయ్యాలని కోరారు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వలు ఎస్సి ఎస్టీలకు సంబందించి అమలు చేస్తున్న ప్రతి ఒక్క కార్యక్రమంపై అందరూ అవగాహనా చేసుకొని ముందుకు సాగాలని కోరుతూ ప్రతి ఒక్క అధికారి ఎస్సి ఎస్టీలు తమ న్యాయమైన పనులపై తమ దగ్గరకు వస్తే ఆలస్యం చెయ్యకుండా వెంటనే చెయ్యాలని, ముక్యంగా ఎస్సి ఎస్టీ కేసులల్లో ఎస్సి ఎస్టీలు రాజీలు కుదుర్చుకోవద్దు అని న్యాయపరంగానే పోరాడాలని ఎస్సి ఎస్టీలు కూడా తప్పుడు కేసులు నమోదు చెయ్యొద్దని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు అనంతరం ఇటీవలే ఆర్ఐ గా బాధ్యతలు తీసుకొని తొలిసారి ఇట్టి కార్యక్రమం నిర్వహించిన కాసోజు రవి గారికి శుభాకాంక్షలు తెలియచేసి శాలువాలతో సత్కరించార.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైళ్ల నర్సిరెడ్డి గారు, ఎస్ఐ సతీష్, ఏపీఓ జనార్దన్ రెడ్డి,ఘాతీఅ రవీంద్ర చారి, ఏపీఎం పకీరయ్య, పంచాయతీ సెంక్రెటరీ యాదగిరి, జిపిఓ ప్రవీణ్, సీసీ భాస్కర్, ష్త్రషీ అశోక్, ఎ.ఘా(ట)మంజుల, ఘాఔ భార్గవి, ఏఎస్ఐ శ్రీనువాస్, ఉప సర్పంచ్ నోముల అంజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మచ్చగిరి, ఎఎని దేవేంద్ర, వార్డ్ సభ్యులు కొల్లు సునీత ఎలిమినేటి నవీన్ రెడ్డి బుశిపాక శ్రీకాంత్ చెనగోని పావని బుశిపాక పద్మ, నేర్లకంటి మచ్చగిరి, బుశిపాక రమేష్, బుశిపాక నరేష్, యాదగిరి, అంజి, అశోక్, నరేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక జన్మదిన వేడుకలు





వాస్తవం : మోత్కూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మోత్కూర్ యూనిట్ కార్యవర్గము మార్చి నెలలో పుట్టిన రోజులు జరుపుకునే 8 మంది పెన్షనర్లకి మంగళవారం సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డి. నరసింహ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా విచ్చేసినారు. వారు మాట్లాడుతూ పెన్షనర్లకి డిజిటల్ ఆరోగ్య కార్డులు జారీ చేయడానికి విధి విధానాలు త్వరలోనే తయారవుతున్నట్టుగా మరియు దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు త్వరలో వెలువడు తాయని ఆ తర్వాత పెన్షనర్లు నగదు రహిత చికిత్సని పొందడానికి వీలవుతుందని తెలిపినారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షులు బి. యాదిరెడ్డి, జిల్లా కార్యదర్శి ఏ. అవిలిమల్లు, యూనిట్ కార్యదర్శి వల్లభాయి, ఉపాధ్యక్షులు టి. మనోహరాచారి, ఎస్. యాదగిరి లక్ష్మి, కోశాధికారి వి. యాదగిరి, జిల్లా ప్రతినిధులు ఎస్. భాస్కరాచారి మరియు ఏ. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# జోగినాథుని గుట్టపై నేత్రపర్వంగా శివపార్వతుల కళ్యాణం



హాజరైన మంత్రి దామోదర్ రాజనర్సింహా

వాస్తవం : అందోల్

జోగిపేట జోగినాథుని జాతరలో భాగంగా మంగళవారంనాడు జోగినాథునిగుట్టపై శివ పార్వ తుల కళ్యాణం భక్తి శ్రద్ధలతో ఆడంబరంగా జరిగింది. వేలాదిమంది భక్తులు హాజరు కాగా అందోలు శాసనసభ్యులురాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి కళ్యాణాన్ని తిలకించారు . వేద పండితుల మంత్రోచ్చరణాలతో కళ్యాణం కన్నుల పండుగగా సాగింది, అలాగే ఈ కళ్యాణానికి మాజీ ట్రేడ్ కార్పో రేషన్ చైర్మన్ మఠం బిక్షపతి హాజరై స్వామి వారిని దర్శనంచేసుకున్నారు.అనంతరం భక్తులు బారులు తీరి శివపార్వతులను దర్శించుకున్నారు. అనంతరం జోగిపేట వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి జోగిపేట కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు సర్పంచులు, భక్తులు ప్రజలు రథోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించాలి



## అదనపు కలెక్టర్ డి.వేణు

వాస్తవం : పెద్దపల్లి ప్రతినిధి

మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో,తన ఛాంబర్ లో జయంతోత్సవాలకు సంబంధించి కార్యనిర్వాహణ పై సమావేశాన్ని అదనపు కలెక్టర్ డి వేణు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ.. ఏప్రిల్ 5న డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ జయంతి,ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.?ఈ ఉత్సవాల సందర్భంగా మహనీయుల జీవిత చరిత్రను,వారు సమాజానికి చేసిన సేవలను నేటి తరానికి చాటిచెప్పేలా విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు.?ప్రచారంలో భాగంగా కరపత్రాలు,గోడ పత్రికల ముద్రణతో పాటు ప్రధాన కూడళ్లలో విగ్రహాల అలంకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,?ఉత్సవాల నిర్వహణలో కుల సంఘాల,ప్రతినిధుల,మేధావుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.?ఈ సమావేశంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి,మండల రవీందర్,వివిధ దళిత కుల సంఘాల నాయకులు,సంఘాల ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఆర్థిక స్వావలంబన

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో రాష్ట్రంలో 10 వేల కోట్లు మహిళలు చార్జీలు ఆదా చేసిన సందర్భంగా వేడుకలు

పలువురు మహిళలకు ఉచిత బస్సు టికెట్ అందించిన కలెక్టర్

ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకుంటున్న మహిళలకు బహుమతుల అందజేత



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగ పడుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి రెండేండ్లకుపైగా పూర్తై 290 కోట్ల ప్రయాణాలు మహిళలు చేయగా, రూ. 10 వేల కోట్లు ఆదా చేసిన సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఆర్టీసీ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై పలువురు మహిళలకు ఉచిత బస్ టికెట్ అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకుంటున్న మహిళలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్ టి సి బస్సుల సేవలు నిత్యం వినియోగించుకుంటున్న పలువురు మహిళలు తమ అభిప్రాయాలు వెల్లడించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ...కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలు, సంక్షేమ ఫలాలు వారి పేరిట, వారికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు 9 డిసెంబర్2023 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఉచిత బస్సు ప్రయాణంతో ప్రైవేట్ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసే మహిళలు డబ్బులు ఆదా చేసుకొని, వాటిని పిల్లల చదువు, స్వయం ఉపాధి, పొదుపు వైపు మళ్లిస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక ప్రగతికి ఈ పథకం దోహదం చేస్తుందని, బస్సుల్లో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని పేర్కొన్నారు.పలు ప్రభుత్వ పథకాలు మహిళల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని తెలిపారు. చీరలు మన సంస్కృతికి నిదర్శనమని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మతు పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు.సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. బ్యాంక్ లింకేజ్ రుణాలు, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో డీఆర్ డీఓ గీత, జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజం, సిరిసిల్ల, వేములవాడ ఆర్ టీసి డిఎంలు ప్రకాశరావు, శ్రీనివాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ మహేష్ కుమార్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో హుండి లెక్కింపు

వాస్తవం: వేములవాడ



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 18 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.రూ.93,52,748 నగదు,మిశ్రమ బంగారం 60 గ్రాములు100 మిల్లి గ్రాములు,మిశ్రమ వెండి -- 2 కిలోల 900 గ్రాములు వచ్చినట్లుగా ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు ప్రకటించారు.ఈ హుండీ లెక్కింపు ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి,ఎసి రాజమౌళి,పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధి కారులు,అధికారులు,పర్యవేక్షకులు,ఆలయ సిబ్బంది,పోలీస్ సిబ్బందితో పాటు శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి పాల్గొన్నారు.

# హైదర్ నగర్ అలీ తలాబ్ చెరువును సుందరీకరణ చేయాలి

హైదర్ నగర్ డివిజన్ ఎంసీపీఐ (యూ) పార్టీ కన్వీనర్ ఇక్రాన్ షేక్



వాస్తవం : శేర్లింగంపల్లి

ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన యంసిపిఐ(యు) నాయకత్వం. ఆల్విన్ కాలనీ సర్కిల్:- హైదర్ నగర్ లో గల అలీ తలాబ్ చెరువును సుందరీకరణ చేయాలనీ ఆల్విన్ కాలనీసర్కిల్ ఉప కమిషనర్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. 2022లో శిలాఫలకం వేసి ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదు.మురుగునీరు చెరువులో కలవడం వలన చెరువు నిండా గుర్రపు డెక్క నిండిపోయింది. ఓ పక్క దుర్వాసనలను వెదజల్లుతుంది మరోపక్క దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో స్థానికంగా ఉన్న ప్రజలు అనారోగ్య సమస్యలకు పాలవుతున్నారని,.పక్కనే ఉన్న గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు, ప్రజలు డెంగ్యూ లాంటి ప్రాణాంతక జ్వరాలతో ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయని కమిషనర్ గారికి వివరించడం జరిగింది. హైదర్ నగర్ అలీ తలాబ్ చెరువులో గుర్రపు డెక్క వెంటనే తొలగించి ప్రజలను ఆరోగ్యాలు అవకుండా కాపాడాలని, చెరువు సుందరికరణ పనులను వెంటనే పూర్తిచేయాలని కోరగా సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్,పల్లె మురళి, హైదర్ నగర్ డివిజన్ కన్వీనర్ ఇక్రాన్ షేక్, స్థానిక వాసులు అఫ్రోజ్, జహంగీర్ ముస్తఫా హాజరయ్యారు.

# ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

## ఉద్యోగ భద్రత కల్పించి ఫిక్సిడ్ వేతనం రూ.18000 అమలు చెయ్యాలి





వాస్తవం : మోత్కూర్

సిపిఎం ప్రభుత్వం ఎన్నికల ముందు ఆశావర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేస్తూ, వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఆశావర్కర్లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ పార్టీ అధికారం లోకి వచ్చి రెండున్నరెండ్లు అవుతున్న వారి సమస్యలను పట్టించుకోక పోవడంతో వారు ఆందోళనలు చేస్తున్నారని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించవలసిన ప్రభుత్వం వారిని నిర్భందించి ఇబ్బందులకు గురించేయడం సరికాదని, నాడు ఎతీం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించ్చారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తన నిర్లక్ష్య వైఖరి విధానాడి ఆశాలకు ఫిక్సడ్ వేతనం రూ 18000/ వేలు నిర్ణయించాలని, కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ 1500 ల పారితోషికాన్ని అమలు చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక





వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్ మినీ స్టేడియం సిరిసిల్లలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రీడాకారులను మంగళవారం ఎంపిక చేశారు. ఈ కార్యక్రములో వివిధ పాఠశాలల పిల్లలు, బాల బాలికలు వివిధ మండలాల నుండి సెలక్షన్ కాబడిన పిల్లలు మాత్రమే ఈజిల్లా స్థాయి క్రీడా పాఠశాలల్లో ఎంపిక చేశారు. ఇందులో పాల్గొన్నటువంటి పిల్లలను మెరిట్ మార్క్స్ ఆధారంగా ఎంపిక చేసి , 27 ఏప్రిల్ నుండి 1 మే 2026 వరకు జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలల ఎంపికకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈజిల్లాస్థాయి క్రీడా పోటీలకు వివిధ మండలాల వ్యాయామ ఉపాధ్యాయ కన్వీనర్ లు పాల్గొని సిరిసిల్ల మినీ స్టేడియం వాలిబాల్ అకాడమీ సంబంధించిన కోచ్ లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి చేతుల మీదుగా విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందిని ఎ రాందాస్ ప్రకటించారు. జిల్లాస్థాయి ఎంపికల లో దాదాపు 50 మంది బాల బాలికలు పాల్గొన్నారు.

# కుటుంబం కోసం సమయాన్ని కేటాయించాలి

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వాస్తవం : గోదావరిఖని

తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని,ప్రస్తుతం ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు తమ కుటుంబ సభ్యుల కోసం ఎక్కువ సమయం కేటాయించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఆయన ఈరోజు ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్ఐ అంజయ్య, ఏఎస్ఐలు ఎం. వెంకటస్వామి (1987), సయ్యద్ రాయిస్ అహ్మద్ (1851)లను పోలీస్ కమిషనర్ పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనన్నారు. ఉద్యోగ విరమణ చేసిన పోలీస్ అధికారులు తమ విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని,కొన్ని సందర్భాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సేవలందించినవారని పేర్కొన్నారు. వీరు రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిగా నిలుస్తారని కొనియాడారు. ఉద్యోగ విరమణ చేసిన అధికారులు తమ ఆరోగ్యం కోసం యోగ లేదా వ్యాయామాన్ని నిరంతరం కొనసాగిస్తూ,ఇకపై కుటుంబ సభ్యులతో సమయాన్ని గడిపి సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని సీపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐలు పెద్దన్న, మల్లేశం,రమేష్, సూపరింటెండెంట్లు ఇంద్రసేనారెడ్డి, సందీప్,సంధ్య, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం, పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎల్లమ్మ బోనాల ఊరేగింపు



వాస్తవం : దౌల్తాబాద్

మండల కేంద్రంలో ఎల్లమ్మ వార్షికోత్సవం సందర్భంగా బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఆలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర గ్రామ ప్రధాన వీధుల మీదుగా భక్తి శ్రద్ధలతో సాగింది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో అలంకరించిన బోనాలను తలపై మోసుకుని పాల్గొన్నారు. డప్పుల మోగింపు, పులి వేషాలు, పోతరాజుల నృత్యాలు ఊరేగింపుకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులు ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్మీ సంకల్ప అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత టాలెంట్ టెస్ట్



వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల పట్టణంలో లక్ష్మీ సంకల్ప అకాడమీ ఆధ్వర్యంలో సాయి శ్రీ జూనియర్ కళాశాలలో 5వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థులకు ఉచిత టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రతి సంవత్సరం టాలెంటె టెస్ట్ లు నిర్వహించడం జరుగుతుందని లక్ష్మీ సంకల్ప అకాడమీ డైరెక్టర్ గడ్డం రాజకుమార్ తెలిపారు. ఈ ఉచిత టాలెంట్ టెస్టులో ప్రతి తరగతిలో 1వ ,2వ ర్యాంకుల విద్యార్థులకు ప్రముఖ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఫ్రీ గా సీటు ఇప్పిస్తామని, అదేవిధంగా 3వ ,4వ, 5వ ర్యాంకుల విద్యార్థులకు ప్రముఖ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 50 శాతం ఫీజు రాయితీ ఇప్పిస్తామని, 6 నుండి 10 ర్యాంకుల విద్యార్థులకు 20 శాతం ఫీజు రాయితీ ఇప్పిస్తామన్నారు. ఆసక్తిగల విద్యార్థులు, టాలెంట్ టెస్ట్ కు హాజరయ్యే విద్యార్థులు వెంటనే ఈ నెంబర్ కు 9346095300 కాల్ చేసి వాట్సాప్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ రాజ్ కుమార్ తెలియజేశారు.

# ప్రమాదాల నివారణకు సూచిక బోర్డుల ఏర్పాటు

## పాల్గొన్న ట్రాఫిక్ ఎస్ఐ రాజు, సర్పంచ్ రెడ్డవేణి పరశురాములు



వాస్తవం : వేములవాడ రూరల్

వేములవాడ అర్బన్ గ్రామీణ మండలంలోని సంకెపల్లి స్టేజీ వద్ద తరచూ జరుగుతున్న ప్రమాదాలను అరికట్టేందుకు మంగళవారం ట్రాఫిక్ పోలీసులు, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు, సర్పంచ్ రెడ్డవేణి పర్శరాములు ఏర్పాట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ..... వాహనదారులు వేగ నియంత్రణ పాటించి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## రామగుండం మేయర్ మహంకాళి స్వామి

వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో ఏప్రిల్ 1 నుండి డివిజన్ లలో పర్యటించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. మునిసిపల్ కార్యాలయం నుండి ఫైవ్ ఇంక్ లైన్ వరకు ఉన్న ప్రధాన రహదారిలో రోడ్ల ప్రక్కన పేరుకుపోయి ఇసుక, మట్టి ప్రమాదకరంగా మారడంతో వాటిని తొలగించాలని ఆదేశాలు జారీ చేయడంతో పాటు మంగళ వారం తెల్లవారుఝాముననే దగ్గరుండి సూచనలు ఇస్తూ జరుగుతున్న పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కార్యాలయం ముందు ప్రధాన రహదారికి ఇరువైపులా బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో పూడుకుపోయిన మట్టిని తొలగింప జేసారు.. హెచ్ కె ఆర్ సంస్థకు చెందిన స్వీపింగ్ ట్రాక్టర్ తెప్పించి రోడ్డు శుభ్రం చేయించారు. అలాగే రోడ్డును ఆక్రమించి చేసిన నిర్మాణాలను తొలగించాలని సదరు ఆక్రమణ దారులకు ఆదేశాలు జారీ చేశారు. స్వయంగా పార పట్టి శుభ్రం చేశారు. ఆ తరువాత 9 వ డివిజన్ వినోభా నగర్ లో పర్యటించారు. స్వచ్ఛ నగరంగా రూపొందించుకోవడశీలో ప్రజలు తమ వంతు పాత్ర పోషిస్తూ భాగస్వాములు కావాలని కోరారు. కాలనీలోని మురుగు నీటి కాలువలో పూడిక తొలగించే పనులను పర్యవేక్షించారు. క్షేత్ర స్థాయిలోనే ఉండి పారిశుద్ధ్య సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఆయన వెంట స్థానిక కార్పొరేటర్ తాళ్ళపెల్లి యుగంధర్ తో పాటు పలువురు కార్పొరేటర్లు, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్, టి పి ఎస్ నవీన్ తదితరులు ఉన్నారు.



# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన తోకల శ్రీనివాస్ రెడ్డి



వాస్తవం : రాజేంద్రనగర్

తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులుగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాసరెడ్డి నియమితుల య్యారు. మంగళవారం నియోజకవర్గం, మైలార్దేవ్ పల్లి డివిజన్ ముఖ్యనాయకులు, పలు డివిజన్ల అధ్యక్షులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు కు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో బూత్ స్థాయి నుండి సంస్థాగతంగా అన్ని విధాలుగా పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, బిజెపి మోర్చా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జనగణనలో మాస్టర్ ట్రైనర్లు కీలకం


## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## సీఎంఎంఎస్, డిజిటల్ విధానం, హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ పై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ

వాస్తవం : రాజన్న సిరిసిల్ల

జనగణన – 2027 లో మాస్టర్ ట్రైనర్లు కీలకమని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.జనగణన 2027లో భాగంగా సెన్సస్ మానిటరింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్, డిజిటల్ విధానం, హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ పై మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో ఈ నెల 29 నుంచి 31 వరకు కొనసాగుతుండగా, మంగళవారం కలెక్టర్ హాజరై మాట్లాడారు.రాష్ట్రంలో డిజిటల్ విధానంలో జరిగే మొదటి జనగణనని వెల్లడించారు. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 9 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027 లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు.జనగణన సేకరించే వివరాలు కీలకమని స్పష్టం చేశారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు. హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్, ఇతర అన్ని అంశాలపై డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ మాస్టర్ ట్రైనర్ శివ రామ కృష్ణ పూర్తి స్థాయిలో వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రతి అంశంపై తెలిపారు.ఈ శిక్షణలో జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, గణాంక అధికారి సంపత్ కుమార్, మాస్టర్ ట్రైనర్ లు, తదితరులు పాల్గొన్నారు.





# సిరిసిల్ల మున్సిపల్ కౌన్సిల్ ఉత్తమ సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## పారిశుధ్య పనులు నిత్యం చేయించాలి

## పన్నులు 100 శాతం వసూలు చేయించాలి

వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల నూతన మున్సిపల్ కౌన్సిల్ ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. సిరిసిల్ల మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో మంగళవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. అందరి సహకారంతో ఇటీవల ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేశామని, నూతన సభ్యులందరికి అభినందనలు తెలియజేసారు.బడ్జెట్ మీటింగ్ చాలా కీలకమని, రెవెన్యూ వ్యయంలో భాగంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, కరెంట్ బిల్లులు, రుణాల చెల్లింపు, పారిశుధ్య పనులకు చెల్లింపులు, ఇతర ఖర్చులు ఉంటాయని, తప్పనిసరిగా 10 శాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. మున్సిపల్ కు రావాల్సిన పన్నులు 100 శాతం వసూలు చేయడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తే 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని వెల్లడించారు. మున్సిపల్ వార్డ్ సభ్యులు తమ పరిధిలో ఇంటి, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేసేందుకు సహకరించాలని, అన్ని షాప్ లు లైసెన్స్ తీసుకునేలా చూడాలని సూచించారు. మున్సిపాలిటీకి చెందిన ఖాళీగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ గదులు అద్దెకు ఇచ్చేందుకు మరోసారి టెండర్లు పిలువాలని ఆదేశించారు.ప్రతి రోజు పారిశుధ్య పనులు పక్కాగా చేయించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా ఇచ్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. పార్క్ లు, వైకుంఠధామాలు, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. కొత్త చెరువులో మరమ్మత్తు పనులు వేగంగా చేయించాలని, ప్రజలు, పిల్లలు వచ్చేలా తీర్చిదిద్దాలని ఆదేశించారు. డీఆర్ సీసీ కేంద్రం పక్కాగా నిర్వహించాలని, ఏబీసీ కేంద్రం వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. సిరిసిల్ల ఖ్యాతి చాటేలా రగుడు జంక్షన్ అభివృద్ధికి శ్రీకారం చుట్టామని, త్వరలోనే వినియోగంలోకి రానున్నదని వెల్లడించారు. అమృత్ పథకం కింద తాగునీటి సమస్యకు పరిష్కారం రానున్నదని వివరించారు. తాగునీటి సమస్య రాకుండా వార్డు సభ్యులు, అధికారులు చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈసమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ దార్ల సందీప్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్ మహేష్ కుమార్, వార్డ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# విద్యారంగ...ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి

**పిఆర్టియు రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి**

**50 శాతం ఫిట్మెంట్‌తో పిఆర్సి వెంటనే ప్రకటించాలి**

**సానుకూలంగా స్పందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**



**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్టియు ముందుండి పోరాటం చేస్తుండగా, ఇప్పటికే వివిధ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి ముందుంచినట్లు పిఆర్టియు రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. వర్గల్ మండలం మజీద్ పల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గాయత్రీ దేవి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మండల శాఖ బాధ్యులు చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఐదు దశాబ్దాల సంఘ ఆవిర్భావం నుండి ఉపాధ్యాయులకు మెరుగైన సౌకర్యాలు, ఎన్నో రాయితీలు కల్పించిన ఘనత పిఆర్టియు సంఘానికి దక్కుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా సంఘనీడలో ఉన్న ప్రతి ఉపాధ్యాయుడికి అండగా ఉంటుండగా, నిబద్ధత, కర్తవ్య నిష్టతతో విశిష్ట సేవలందించిన సంఘం ప్రతి ఉపాధ్యాయుడికి గౌరవం, గుర్తింపు తెచ్చిందని తెలిపారు. కాగా 50 శాతం ఫిట్మెంట్ తో ప్రభుత్వం వెంటనే పిఆర్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. పిఆర్సి కాలపరిమితి ముగిసి 30 నెలలు దాటుతున్న కమిటీ పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తున్నట్లు విమర్శించారు. అలాగే ప్రభుత్వం ఉపాధ్యాయుల కు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను మంజూరి చేయాలని, రిటైర్మెంట్ ఉద్యోగుల బకాయిలు ఒకే విడతలు చెల్లించాలని కోరారు. అయితే పదవి విరమణ పొందుతున్న గాయత్రీ దేవి విధి నిర్వహణలో మెరుగైన సేవలు అందించగా, సంఘ పటిష్టతకు కృషి చేసినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సునీత, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, పిఆర్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి, శశిధర శర్మ,మండల సంఘ ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి పాల్గొన్నారు.

# అకాల వర్షంతో అపారం నష్టం

**అన్నదాత కుదేలు**

**పరిహారం అందించాలని తహశీల్దార్‌కు వినతి**





**వాస్తవం : చందుర్తి**

అకాల వర్షం కురవడంతో అపార నష్టం వాటిల్లింది. పంట చేతికందే సమయంలో ఈదురు గాలులతో వర్షం కురవడంతో వరి పంట నేల రాలింది. మెరుపులు, పిడుగులతో వర్షానికి రైతులు కుదేలు అయ్యారు. చందుర్తి మండల కేంద్రంతో పాటు గ్రామ గ్రామాన అకాల వర్షం కురవడంతో రైతుల వరిపొలాల వరి గింజలు కిందపడడంతో నష్టం వాటిల్లింది. మామిడి తోటలోని మామిడికాయలు కింద పోవడంతో రైతుకు నష్టం జరిగింది. వేసవికాలంలో అకస్మాత్తుగా ఈదురు గాలులతో మెరుపులు, పిడుగులతో వర్షం కురవడంతో భయాందోళనకు గురయ్యారు. విద్యుత్ సరఫరకు అంతరాయం జరిగింది. వేసవికాలంలో వరి ధాన్యం చేతికందే సమయంలో ఆదిలోనే అకాల కురిసిన అకాల వర్షానికి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షంతో నష్టం వాటిల్లించగా బాధిత రైతులు మంగళవారం చందుర్తి తహశీల్దార్ కి నష్టపరిహారానికి ప్రభుత్వానికి నివేదికలు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు చిలక పెంటయ్య, సంఘం ప్రతినిధులు, బాధిత రైతులు పాల్గొన్నారు.

# అప్రమత్తతతో పెద్ద ప్రమాదాన్ని తప్పించిన డ్రైవర్ హోమ్ గార్డ్ తేజ

**ప్రధాన రహదారిపై తెగిన కరెంట్ వైర్లను**

**గుర్తించి అప్రమత్తంగా వ్యవహరించిన తేజ**



**వాస్తవం : తంగళ్ళపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగలపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున రాత్రి సుమారు రెండు గంటల సమయంలో సిరిసిల్ల డిఎస్పీ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో రాత్రి సమయంలో వచ్చిన గాలి తడూర్ చౌరస్తా వద్ద రోడ్డుకు అడ్డంగా కరెంట్ వైర్లు తెగి పడి ఉండగా,అదే సమయంలో పెట్రోలింగ్ చేస్తూ అటు వైపు వెళ్తుండగా వాహన డ్రైవర్ తేజ పరిస్థితిని గమనించి వెంటనే అప్రమత్తమయ్యారు.వాహనాన్ని ఆపి ప్రమాదాన్ని అంచనా వేసి డిఎస్పీకి తెలియజేయగా వెంటనే సంబంధిత శాఖ అధికారులకు తెలియజేసి వైర్లను సరిచేయడంతో ఎలాంటి ప్రమాదం జరగకుండా నివారించగలిగారు.ముందుగానే ప్రమాదాన్ని గుర్తించి అప్రమత్తమై వ్యవహరించి డ్రైవర్ తేజ చూపిన చాకచక్యం వల్ల పెద్ద ప్రమాదం తప్పినట్లు పోలీస్ అధికారులు అభినందించారు.డ్రైవర్ అంటే కేవలం వాహనం నడిపేవారే కాకుండా,అప్రమత్తతతో ప్రజల ప్రాణాలను కాపాడగల బాధ్యతగల వ్యక్తి అని తేజ నిరూపించారు.

# రైతులకు పంట మార్పిడి గురించి అవగాహన కార్యక్రమం



**వాస్తవం : తంగళ్ళపల్లి**

తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, సిరిసిల్ల ఆధ్వర్యంలో జిల్లెల్ల గ్రామంలో పంట మార్పిడి పై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ డాక్టర్ ఆర్. సాయికుమార్ మాట్లాడుతూ రైతులు వరికి బదులుగా ప్రత్యమ్నయ పంటలైన మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, నువ్వులు, కంది, వంటి పంటలు వేసుకోవాలని సూచించారు. రైతులు పంట మార్పిడి చేయడం ద్వారా వైవిధ్యం పెంపొందిస్తూ అధిక దిగుబడులను సాధించవచ్చుని వ్యవసాయ కళాశాల, జిల్లెల్ల ప్రొఫసర్ డాక్టర్ మధుకర్ రావు తెలిపారు. అదేవిధంగా పంటల మార్పిడి వేయడంలో ఎటువంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని శాస్త్రవెత్తలు రైతుల నుండి సమాచారం సేకరించారు. మండల వ్యవసాయ అధికారి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ వరికి బదులుగా ఆయిల్ పామ్ సాగు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి గౌతమి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహావీర్ 2625 జయంతి వేడుకల్లో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే



**వాస్తవం : జూబ్లీహిల్స్**

యూసఫ్ గూడ డివిజన్( జూబ్లీహిల్స్ నియోజకవర్గం )శ్రీకృష్ణ నగర్‌లోని జైన్ శ్వేతాంబర్ మందిరంలో సంఘ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మహావీర్ 2625వ జయంతి వేడుకలకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ కమిటీ నిర్వాహకుల పిలుపుమేరకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు.ఎం.ఎల్.ఎ. వి.నవీన్ యాదవ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి తాను రుణపడి ఉంటానని తెలిపారు. జైన్ మందిరానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల పెంపు కోసం తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జైన్ మందిర్ కి సంబదించిన కమిటీ సభ్యులు,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు,భక్తులు స్థానికులు పాల్గొన్నారు.



# అత్యవసర పరిస్థితుల్లో సమాజానికి ఆధారం పోలీసులు, డాక్టర్లే

**పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాల్, ఐపీఎస్**
**ఆర్వీఎం మెడికల్ కళాశాలలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన సదస్సు**
**సైబర్ నేరాలు, ర్యాగింగ్‌పై విద్యార్థులకు సూచనలు**

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే కీలక బాధ్యత పోలీసులు, డాక్టర్లదే అన్ని ఒక్క నిర్లక్ష్యం ప్రాణనష్టం దారి తీస్తుంది. ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు అని పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాల్, ఐపీఎస్ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా ములుగు మండలం లక్ష్మక్కపల్లి శివారులోని ఆర్వీఎం మెడికల్ కళాశాలలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాల్, ఐపీఎస్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు మితిమీరిన వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, రాంగ్ రూట్ ప్రయాణం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాలే ప్రధానమని వివరించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, నిర్దేశిత వేగం పాటించడం వంటి ప్రాథమిక భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మత్తుపదార్థాల వినియోగం శారీరక, మానసిక ఆరోగ్యాలపై తీవ్ర ప్రభావం చూపడమే కాక చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇదే సందర్భంలో సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని, యువత తప్పుడు ఆఫర్లకు లోనవకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కాలేజీలలో ర్యాగింగ్ పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణాన్ని కొనసాగించాలని చెప్పారు. పోలీసులు, డాక్టర్లు సమన్వయంతో పనిచేస్తే సమాజ భద్రత మరింత బలపడుతుందని పేర్కొన్నారు.సిద్దిపేటలో మన పోలీస్--మన ఊరు కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో సమస్యలు తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళాలు, సీసీటీవీ ఏర్పాటు, సురక్షా చర్యలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్. యాకయ్య, సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, ఏసీపీ కే. నర్సింహులు, సీఐ డి. రవిరాజు, ట్రాఫిక్ సీఐ ఎం. మురళి, ములుగు ఎస్ఐ వి. రఘుపతి తదితరులు పాల్గొన్నారు.




# అకాల వర్షంతో తడిచిన మొక్కజొన్నలు

**రైతులను ఆదుకోవాలని నాయకుల డిమాండ్**

వాస్తవం : హుస్నాబాద్

అకాల వర్షంతో మార్కెట్ యార్డుల్లో ఆరబోసిన మొక్కజొన్నల రాశులు తడవడంతో, అలాగే బస్తాల్లో నింపిన మొక్కజొన్నలు కూడా తడవడంతో రైతులు విలవిలలాడుతున్నారు. 20 రోజుల క్రితం వచ్చిన అకాల వర్షం, ఈదురుగాలులతో మామిడి పిందెలు నేలరాలి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లగా ఇంతవరకు వాటిపై పంట నష్టం వివరాలు సేకరణ చేయకపోగా ఇప్పుడు కురిసిన అకాల వర్షానికి, ఈదురు గాలులకు మొక్కజొన్న తడవడంతో రైతులు ఆక్రోశిస్తున్నారు. కాగా మంగళవారం రాత్రి రెండు గంటల ప్రాంతంలో వచ్చిన అకాల వర్షానికి హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయం మార్కెట్ యార్డులో ఆరబోసిన మొక్కజొన్నలు తడవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్క్ ఫెడ్ అధికారుల యొక్క నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారిందని పూర్తిగా ఎండిన మొక్కజొన్నలను మార్క్ ఫెడ్ అధికారులు సంచులు ఇవ్వకపోవడం వల్లనే మక్కలు నానిపోయిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపిస్తున్నారు. సరైన సమయంలో కాంటా పెడితే రైతులకు ఇలాంటి ఇబ్బంది తలెత్తేది కాదని రైతులు వాపోతున్నారు. రైతులు కష్టపడి పండించిన పంటను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే తడిచిన మొక్కజొన్నలను కొనుగోలు చేసి ఆదుకోవాలని, మొక్కజొన్న కొనుగోళ్ళు వేగవంతం లేకపోవడం వల్లనే రైతులు రోజుల తరబడి కాలం గడపాల్సి వచ్చిందని సుమారు 18 రోజుల క్రితం మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభించినప్పటికి ఇప్పటివరకు కేవలం నాలుగు వేల క్వింటాల్స్ వరకు మాత్రమే కొనుగోలు జరిపారని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి ఆరోపించారు. వాతావరణ పరిస్థితులు బాగా లేవు అని తెలిసినప్పటికీ కొనుగోలు కేంద్రంలో అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే రైతుల చేతికి వచ్చిన పంట నష్టపోవాల్సి వచ్చింది అన్నారు. కనీసం ఇప్పటికైనా కొనుగోలు కేంద్రంలో వెంటనే వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మార్క్ ఫెడ్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే రైతులకు శాపంగా మారిందని, రెవెన్యూ అధికారులు స్పందించి రైతుల బాధలను దృష్టిలో ఉంచుకొని ఆర్డీవో మరియు తాసిల్దార్ మార్కెట్ యార్డును సందర్శించి వెంటనే తడిచిన మొక్కజొన్నల కొనుగోలు చేయాలని భారతీయ కిసాన్ సంగ్ డివిజన్ ఇన్చార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.







# తిరుమలగిరి మండలకేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించాలి**
**మాజీ ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి**

వాస్తవం : తిరుమలగిరి

తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ కు హాజరై తిరుగుప్రయాణం మార్గమధ్యలో తిరుమలగిరి మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు మహనీయుల జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం దేశంలోని కులమతాలకు అతీతంగా పేద ధనిక అనే బేధాలు లేకుండా అందరికి సమ న్యాయం అందాలన్న గొప్ప మహనీయుడన్నారు. మహిళలకు ఓటుహక్కు ఉంటేనే దేశ భవిష్యత్తు బాగుంటదని ఆనాడే ఓటు హక్కును కల్పించిన గొప్ప మార్గదర్శకుడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జుమ్మిలాల్, మండల నాయకులు శాగంటి రాములు, పత్తెపురం సుధాకర్, గిలకత్తుల రాముగౌడ్, రాజశేఖర్, సతీష్ గౌడ్, డి వెంకన్న, జె ఎస్ ఎస్ జిల్లా నాయకులు నీర్మాల బాలకృష్ణ, ఓయూ విద్యార్థి నాయకులు ఉదయ్, ప్రవీణ్, సురేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.





## కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలి



**సీతారాం ధూళిపాళ**

వాస్తవం : రాజేంద్రనగర్

కార్మికుల ఎస్ఎస్సి నియమాలను అమలు చేయాలని న్యాయపరమైన వారి డిమాండ్లను నెరవేర్చాలని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం బిఆర్ఎస్ మణికొండ పార్టీ నాయకులు ఇబ్రహీం బాగ్ విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు చేపట్టిన కార్మికులకు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు తాత్కాలిక ఉద్యోగులుగా చూడడం తగదన్నారు. సమాన పనికి సమాన వేతనం అనే సూత్రాన్ని ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే కార్మికులు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. కార్మికుల సమస్యను రాజకీయ కోణంగా కాకుండా మానవీయ దృష్టితో పరిష్కరించాలని ప్రభుత్వానికి హితవు పలికారు. ప్రభుత్వం వెంటనే చర్యలు ప్రారంభించి కార్మికులకు స్పష్టమైన హామీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# చిన్న ఉద్యోగులపై పెద్ద నిర్లక్ష్యం


## హెూంగార్డుల బదిలీలపై పట్టింపులేని ప్రభుత్వాలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హోంగార్డులను స్వరాష్ట్రాలకు బదిలీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అనేక మార్లు రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించినప్పటికీ ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి.



- ఎంతకాలం విన్నవించాలి..
- ప్రభుత్వాలకు పట్టదా?
- ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు స్పందించాలి
- స్థానికత కలిగిన 200 మంది హోంగార్డులను సత్వరమే బదిలీ చేయాలి

15 సంవత్సరాల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో నియమితులైన దాదాపు 200 మంది హోంగార్డులు చాలీచాలని రోజు వారి వేతనాలతోను, కుటుంబాలకు దూరంగా ఉంటూ తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారు.వారంతా రాష్ట్ర స్థానికతను కలిగి ఉన్నారు. ఇంటర్మీడియట్ వరకు వారి చదువు రాష్ట్రంలోనే కొనసాగింది. దీంతో వారు తెలంగాణలో నాన్ లోకల్‌గా పరిగణించబడుతున్నారు.





వాస్తవం : : హైదరాబాద్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన 2014 తరువాత ఆంధ్రప్రదేశ్ స్థానికతకు చెందిన హోమ్ గార్డ్స్ తెలంగాణలో ఉండిపోవలసి వచ్చింది. అన్ని ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులను వారి స్థానికత ప్రకారం మార్చినప్పటికీ, హోంగార్డులను మార్చలేదు. హోంగార్డ్స్ కానిస్టేబుల్‌గా చాలా మంది రిక్రూట్ అయ్యారు.రాష్ట్రంలోని హోంగార్డుల సమస్యల పరిష్కారంపైన, తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీల వ్యవహారంపైన ఏపీలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హెూంగార్డులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం తమ విధులతోను, కుటుంబాలకు దూరంగా ఉంటూ అంకిత భావమైన సేవలందిస్తున్న తమపై ఇంత నిర్లక్ష్యమా అని వారు అంటున్నారు. ఉమ్మడి హోమ్ గార్డు ఉద్యోగం కోసం తెలంగాణలోను, కుటుంబం ఆంధ్రప్రదేశ్ లోను ఉంటూ వారి విధులు కొనసాగిస్తున్నారు. హోంగార్డుల అసలు విధులతోపాటు మంత్రులు, పోలీసు ఉన్నతాధికారుల ఇళ్లల్లో అనధికారిక సేవలకు వినియోగించుకుంటున్నారు. హోమ్ గార్డుల ఉద్యోగం తెలంగాణలోను, కుటుంబం ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం వలన వారు మానసికంగాను, కుటుంబ పరంగాను విధులకు వెళ్లడానికి రవాణా పరంగా, ఆర్థికంగా సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. అదే తరహాగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన హోంగార్డులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర విభజన జరిగి యేండ్లు గడుస్తున్నా స్వరాష్ట్రాలకు వెళ్లాలని ఎదురుచూస్తున్న హోమ్ గార్డుల సమస్యల్ని ఇప్పటికే అనేక మార్లు ప్రభుత్వాల దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చినా పరిష్కారమవ్వలేదు. హోమ్ గార్డుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తెలంగాణలో పనిచేస్తున్న వారిని రాష్ట్రానికి వచ్చేలా కృషిచేయాలని అనేకసార్లు ఏపీ ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు లేఖలు రాసినప్పటికీ కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదు. హోమ్ గార్డుల తల్లిదండ్రులు వృద్ధాప్యంలో ఉండటం వలన, వారి బాగోగులను చూసుకోలేకపోతున్నారు. ఒక వైపు వారి పిల్లలు తెలంగాణలోను, ఆంధ్రప్రదేశ్‌లోను చదువుతున్నారు. వారి బదిలీలు సకాలంలో కొనసాగకపోవడంతో భవిష్యత్తులో రాష్ట్ర స్థానికతను కోల్పోవలిసి వస్తుంది. చిన్నస్థాయి ఉద్యోగులు, వారి కుటుంబ, ఆర్థిక పరిస్థితులు దృష్టా హోంగార్డులు తెలంగాణలో పనిచేస్తుండటంతో వారి కుటుంబాల బాగోగులను పట్టించుకునే పరిస్థితి లేకపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హోమ్ గార్డులు చిన్న స్థాయి ఉద్యోగులు, వారి కుటుంబం, ఆర్థిక పరిస్థితులు దృష్టా హోంగార్డులు తెలంగాణలో పనిచేస్తూ ఉండిపోవడం వల్ల వారి కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికైనా ఏపీలో కూటమి ప్రభుత్వం సత్వరమే స్పందించి హోంగార్డుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.

**ఎంతకాలం విన్నవించాలి..**

**ప్రభుత్వాలకు పట్టదా?**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హోంగార్డులను స్వరాష్ట్రాలకు బదిలీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అనేక మార్లు రాష్ట్ర ప్రభుత్వాలకు విన్నవించినప్పటికీ ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఏపీ సీఎం చంద్రబాబు నుంచి హోంమంత్రి వంగలపూడి అనిత, సీఎస్‌తోపాటు డీజీపీకి అనేక మార్లు లేఖలు రాసినప్పటికీ, స్వయంగా వినతులు ఇచ్చినప్పటికీ వారు పట్టనట్టు ఉంటున్నారు. సామాన్య హోంగార్డులకు చిన్న బదిలీ సమస్యను మాత్రం ఉభయ రాష్ట్రాల్లో ఎన్ని ప్రభుత్వాలు మారినా వాటిని పట్టించుకోకపోవడం దారుణం. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రబాబు ప్రభుత్వం హోంగార్డుల సమస్యలపై ఆలకించడంలేదని, ఎన్ని వినతులు చేసినా అవి బుట్టదాఖలవుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. 15 సంవత్సరాల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో నియమితులైన దాదాపు 200 మంది హోంగార్డులు చాలీచాలని రోజు వారి వేతనాలతోను, కుటుంబాలకు దూరంగా ఉంటూ తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారు.వారంతా రాష్ట్ర స్థానికతను కలిగి ఉన్నారు. ఇంటర్మీడియట్ వరకు వారి చదువు రాష్ట్రంలోనే కొనసాగింది. దీంతో వారు తెలంగాణలో నాన్ లోకల్‌గా పరిగణించబడుతున్నారు. ఈ కారణాలతో తెలంగాణలోని కానిస్టేబుల్ ఎంపికలో హోంగార్డులకు ఇచ్చే వెసులుబాటును కోల్పోతున్నామని హెూంగార్డులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర కానిస్టేబుల్ ఎంపికలో దరఖాస్తు చేసుకోగా, వారి సర్వీసు తెలంగాణలో ఉండటంతో. .వారికి రాష్ట్ర కోటా వర్తించబోదని చెబుతున్నారని, ఫలితంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ హోంగార్డులు నష్టపోతున్నారన్నారు.ఇప్పటికైనా చిన్న ఉద్యోగులు హెూంగార్డుల సమస్యలను రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇరు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు,రేవంత్‌రెడ్డి ఈ సమస్యపై దృష్టి నిలిపి సమస్యకు పరిష్కారం చూపాలని బాధిత హెూంగార్డులు ఎదురు చూస్తున్నారు.

---

# సామ్రాజ వాదుల వల్ల భారతదేశానికి ముప్పు

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి**

**వరంగల్ జిల్లా ప్రతినిధి: (వాస్తవం)**



సిపిఐ ఖిలా వరంగల్ మండల సమితి సమావేశం శివనగర్ తమ్మెర భవన్ లో ఓర్సు రాజు అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి హాజరై మాట్లాడుతూ.. దేశంలోని పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులేనని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి ఆచరణలో అరాకొర అమలు చేసి గొప్పలు చెప్పుకుంటున్నాయని ఆరోపించారు. కేంద్రంలో ప్రధాని మోదీ పరిపాలనలో దేశం తిరోగమనానికి వెళ్లిందని, కేవలం ప్రసంగాలు, మాటలు తప్పితే ప్రజలకు చేసేందేమీ లేదని విమర్శించారు. దేశంలో నెలకొన్న సమస్యలు ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్న చందంగా తయారైయ్యాయని విమర్శించారు. ఇరాన్‌పై యుద్ధం చేస్తున్న అమెరికా, ఇజ్రాయెల్‌ల సామ్రాజ్యవాదం నశించాలని, ఈ యుద్ధం కారణంగా మన దేశంలో పెరిగిన గ్యాస్, నిత్యావసరాల ధరలను అదుపు చేయటంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. అమెరికా యుద్ధ చర్యలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తక్షణమే మౌనం వీడి, ఇరాన్‌పై అమెరికా - ఇజ్రాయిల్ దేశాలు చేస్తున్న యుద్ధాన్ని ఖండించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండున్నర ఏళ్ల కావొస్తున్నా ప్రజా సమస్యలు పరిష్కారంలో జాప్యం కారణంగా రాష్ట్రంలో పూర్తిగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా సిపిఐ పోరాడుతుందని ప్రజా పోరాటాల పార్టీ సిపిఐకి చేయూతనివ్వండి ఏప్రిల్ ఒకటి నుండి పది వరకు సిపిఐ ఇంటింటి మాస్ ఫండ్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయండి.ఈ కార్యక్రమంలో ఖిలా వరంగల్ సహాయ కార్యదర్శి తాళ్లపల్లి జాన్ పాల్, మండల కార్యవర్గ సభ్యులు సుంకరి భవాని, నల్లతీగల కుమార్, గజవెల్లి చిరంజీవి, ఉప్పుల రవి, మండల సమితి సభ్యులు రోళ్ళ యాదమ్మ, జట్టి విజయలక్ష్మి, కుమార్, బాబు, ఖాజా మైనుద్దీన్, రాజేందర్ పాల్గొన్నారు.

# రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులుగా అనంతరావు కులకర్ణి

**వాస్తవం : అందోల్**



రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులుగా పుల్కల్ మండలానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు అనంతరావు కులకర్ణి నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనను జాతీయ నాయకులు నియమించినట్లు తెలిపారు తెలిపారు. ఆయన నియామకం పట్ల పుల్కల్, అందోల్ ,వట్పల్లి,చౌటు కూర్, మండల లకు చెందిన బిజెపి నాయకులు, అలాగే అందోల్ నియోజకవర్గం బిజెపి నాయకులు హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గంలో ఎంపిక చేసినందుకు పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తామని ఆయన తెలిపారు